



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 16 జూన్ 2025 పేజీలు 8


# నేడు "రైతు నేస్తం" కార్యక్రమం

- ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖీ
- రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కు ఏర్పాట్లు
- రాష్ట్ర వ్యాప్తంగా 1031. రైతు వేదికల్లో రైతు నేస్తం లైవ్ టెలీ కాస్ట్
- జిల్లాలో 48 రైతు వేదికల్లో లైవ్ టెలీ కాస్ట్ కు ఏర్పాట్లు
- రైతు నేస్తం కార్యక్రమం కు రైతు వేదికలను అందంగా ముస్తాబు చేయాలి

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** నేడు నిర్వహించనున్న "రైతు నేస్తం" కార్యక్రమం కు రైతు వేదికలలో అన్ని ఏర్పాట్లు చేయాలని,రైతు వేదికలను అందంగా ముస్తాబు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం వ్యవసాయ అధికారులు,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు,అనుబంధ శాఖలు, సంబంధిత అధికారులతో వెబెక్స్ నిర్వహించి సమీక్షించారు. ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికత ద్వారా వ్యవసాయ సాగు, తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అందించే సూచనలు, సలహాలు, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు తెలియజేసేందుకు గాను నేడు (జూన్ 16 )న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి "రైతు నేస్తం" కార్యక్రమాన్ని ప్రారంభించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు..రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం కూడా ప్రారంభిస్తారని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న "రైతు నేస్తం" కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులందరూ వీక్షించి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 86 రైతు వేదికలు ఉండగా, ప్రస్తుతం 16 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విధానం అందుబాటులో ఉందని,నేడు జూన్ 16 న మరో 32 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విధానం ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి "రైతు నేస్తం" ద్వారా అందించే సూచనలు, సలహాలను రైతులందరూ విని సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం తోపాటు ,అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు కనీసం 250 మంది సిద్ధంగా ఉండేలా జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు టెక్నికల్ సెషన్ ఉంటుందని,సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ప్రతి రైతు వేదికను పండగ వాతావరణంలో మామిడి తోరణాలు, కొబ్బరి ఆకులు,పూలతో అలంకరించాలని చెప్పారు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఏ రైతు వేదిక లో ఉన్న రైతులతోనైనా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతి రైతు వేదికలోతప్పనిసరిగా మండల స్థాయి అధికారి హాజరుకావాలని, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో కలిసి ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఒక్కొక్క రైతు వేదికకు తహశీల్దార్, ఎం.పి.డి. ఓ,ఎం.పి. ఓలను ఇన్చార్జి అధికారిగా నియమించినట్లు,వ్యవసాయ అధికారి పర్యవేక్షణ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు వారి వారి మండలం లలో హాజరు కానున్నట్లు తెలిపారు. తహసిల్దార్, ఎంపీడీవో, ఎం.పి.ఓ మండల వ్యవసాయ అధికారులు,మండల ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. అదనపు కలెక్టర్ లు,ఆర్డీవోలు, వారికి అందుబాటులో ఉన్న రైతు వేదిక లో "రైతు నేస్తం" కార్యక్రమానికి హాజరు కావాలని, తను ఒక రైతు వేదికలో హాజరవుతానని కలెక్టర్ తెలిపారు. "రైతు నేస్తం" కార్యక్రమానికి ఎం.పి.,ఎం.ఎల్. ఏ.లను ప్రజా ప్రతినిధులు ఆహ్వానించినట్లు,నియోజకవర్గం లో రైతు వేదిక లో ఎం.ఎల్. ఏ.లు కూడా హాజరు అవుతారని తెలిపారు రైతులు 16 న నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ వెబెక్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్,డి.అర్.డి. ఓ నర్సింహులు,ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్,అర్.డి. ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు "రైతు నేస్తం" రైతులతో

## - సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నేడు మండల పరిధిలోని రుద్రారం, నవాబుపేట్, లింగంపల్లి గ్రామాలలోని రైతు వేదిక భవనంలో మధ్యాహ్నం 4గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 1031రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని,మండల పరిధిలోని రైతులందరూ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రతలు తీసుకోవాలి.

- దయానంద విద్యాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు.
- డాక్టర్. దామ వంశీ, డాక్టర్. పి. మానస వీణ.






**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** వేదనగర్ లోని దయానంద విద్యా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు కార్యక్రమం నిర్వహించారు. తలమర్ల మోహన్ రెడ్డి, పాఠశాల కార్యదర్శి బండ్ల నాగేశ్వర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉచిత వైద్య సేవ అందిస్తున్నట్లు దయనంద సమితి వారు తెలిపారు. డాక్టర్ దామ వంశీ,డాక్టర్. పి మానసవీణ ఉచిత వైద్య సేవలను అందించారు. దాదాపు 120 మందికి బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. సీజనల్ వ్యాధులకు గురికాకుండా పరిశుభ్రతను పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్. దామ వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దయానంద విద్యాసమితి కార్యదర్శి బండ్ల నాగేశ్వర్ రెడ్డి,పుట్ట శ్రీనివాస్ ఆర్య కరస్పాండెంట్, హరినాథ్ రెడ్డి ప్రిన్సిపాల్, మనోజ్ దోత్రే సమన్వయకర్త, రామచంద్ర సఫారీ, జేరుబండి వినయ్ ఫార్మాసిస్ట్, పబ్బతి సుధాకర్, నరేంద్ర గణప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టును ప్రభుత్వం ఆదుకోవాలి

వర్కింగ్ జర్నస్టులకు ఇండ్లు కేటాయించాలి
- ఇతర సంక్షేమ పథకాలు సైతం అందజేయాలి
- సీనియర్ జర్నలిస్టు టి డబ్ల్యూ జె ఎఫ్ ఫౌండర్ మెంబర్ మంగళగిరి యాదగిరి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రతి జర్నలిస్టు ప్రభుత్వం ఆదుకోవాలి ఇండ్లు కేటాయించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీనియర్ పాత్రికేయులు టిడబ్ల్యూజేఎఫ్ ఫౌండర్ మెంబర్ ఎం యాదగిరి అన్నారు. ఇంటి స్థలాలు రాని జర్నలిస్టులకు నిర్మాణం పూర్తయిన ఇండ్లు దివిటి పల్లి , మౌలాలిగుట్ట దగ్గర వెంటనే ఇవ్వాలని అన్నారు. కొంతమంది కోర్టును ఆశ్రయించిన వారి సమస్యలను పరిష్కారం చేసి జర్నలిస్టుల మధ్య విభేదాలు లేకుండా ఒకవైపు ప్రజాప్రతినిధులు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్లను ఎవరికి వారే సొంత డబ్బులతో నిర్మాణం చేసుకున్నారు కాబట్టి ఇప్పుడే మౌలిక వసతులు ఏర్పాటు చేసుకున్న సమయంలో విమర్శలకు ప్రతి విమర్శలకు ఆస్కారం లేకుండా అధికారులు జర్నలిస్టుల సమస్యలను పరిశ్కారం చేయాలని ఇటు జిల్లా కేంద్రంతో పాటు ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టులకు ప్రభుత్వం చేపట్టే ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇచ్చి జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు . ఇండ్లను కెటాయించి వారినందరిని బేషరతుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజేఎఫ్ సంఘం బలోపేతం కావాలంటే... జర్నలిస్టులు ఎదురుకుంటున్న ఇంటి స్థలాలు హెల్త్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలు, కాళాశాలల్లో ఫీజులు మినహాయింపు కార్యక్రమాల వంటి అంశాలపైనే జర్నలిస్టులు సంఘాలు కాని ఈమేరకు తమ పోరాటాలు కొనసాగించాలని వ్యక్తిగతంగా నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇండ్ల వ్యవహారంలో జోక్యం చేసుకోవడం ఏమాత్రం తగదని ఆయన సూచించారు -టీయూడబ్ల్యూజేఎఫ్ బలోపేతానికి సహకరించాలీ తప్ప విచ్చున్నానికి ఎవరు పాల్పడినా ఫౌండర్ మెంబర్లుగా ఆలాంటి వారిని గుర్తించి క్రమ శిక్షణ చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఇటీవల సంఘంలో చేరిన వారిపై గాని మరే ఇతరులపైగాని సంఘం తీసుకున్న నిర్ణయంలో నా జోక్యం లేదని ఇందుమూలంగా తెలియ చేస్తున్నాను. ఇలాంటి అంశాలను నేను ఎనాడూ.. ప్రోత్సహించలేదు. నేను మాట్లాడిన పోటోను ప్రెస్ మీట్లో మాట్లాడినట్లుగా రావడం నాకు బాదకరంగా ఉందన్నారు. యూనియన్ ఫౌండర్ మెంబరుగా కొనసాగుతున్నాను తప్ప నాకు యూనియన్లో ఏలాంటి పదువులు తీసుకోలేదని తెలియ చేస్తున్నాను. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో జర్నలిస్టుల సమస్యలను తొందరగా పరిష్కారం చేసి ఆదుకోవాలని అన్నారు. యూనియన్లు వేరయినా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో అందరు ఒకటిగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేడు రైతు నేస్తం కార్యక్రమం

**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రైతువేదికలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వేమడ్డి తెలిపారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ల ప్రారంభోత్సవం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో క్లుప్తంగా చూడడం జరుగుతుందని తెలిపారు మండలంలో ఉన్న రైతులు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## యాదవ హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక



**కొత్తపల్లి: (మేజర్ న్యూస్) :** యాదవ హక్కుల పోరాట సమితి కొత్తపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటయ్య ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. నూతన మండల కమిటీ అధ్యక్షులుగా ఆంజనేయులు ను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఆల్ ఇండియా యాదవ కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుర్రం హనుమంతు మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు యాదవ కురుమ ఓటు బ్యాంకు ని వాడుకొని, గెలుపొందిన తరువాత వదిలేస్తున్నారని, మండిపడ్డారు. గెలుపొందిన తర్వాత పట్టించుకునే నాథుడే లేడని, ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు బీసీలను కలుపుకొని, అందరం ఏకమై స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని, అన్నారు. బీసీలు ఎవరైనా ఇండిపెండెంట్ ఎవరైనా సరే పోటీ చేస్తే వారిని కలుపుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లా కమిటీ నారాయణపేట జిల్లాలో ప్రతి గ్రామానికి వస్తుందని, ఈనెల చివరి వారంలో కోస్గి లో యాదవ కురుమ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సభకు యాదవ కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అల్లి రాజు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, అమృత్ యాదవ్, మోహన్ యాదవ్, భగవంతు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో పడమటి అంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ళ రవికుమార్ మాట్లాడుతూ...ప్రజా జీవితంలో క్షేత్రస్థాయి నుంచి నిబద్ధతతో అడుగులు వేస్తూ కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ఎదిగారని కొనియాడారు.భారత ప్రధాని నరేంద్ర మోది నిర్దేశించిన లక్ష్యాలు అందుకునేందుకు బొగ్గు గనుల శాఖ ఎంతో కీలకమని ఆ శాఖకు ఎంతో వన్నె తెచ్చి విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు.మన రాష్ట్రంలో వెనుకబడిన బిజెపి పార్టీని 8 ఎమ్మెల్యే స్థానాలను 8 ఎంపీ స్థానాలను మూడు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గెలుచుకున్నామని. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందని రోజురోజుకు దిగజారే రాజకీయం చేస్తుందని బిజెపి నాయకులు దృష్టిలో ఉంచుకొని రాబోయే స్థానిక సంస్థల గత ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలో ఊరూరా బిజెపి జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్,జిల్లా కార్యదర్శి కల్లూరి నాగప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లికార్జున్, బిజెపి కృష్ణ మండల మాజీ అధ్యక్షులు జగ్గలి హుస్సేనప్ప, జి.శ్రీనివాస్, మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మక్తల్ బిజెపి నాయకులు కురువ లింగం, విద్యాసాగర్, శివరామ్,మాజీ ఎంపిటిసి తిమ్మప్ప, మహేష్ సాగర్, పీకే.నరసింహ, రాజాగౌడ్, సురేష్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నీ కైవసం చేసుకోవాలి

### బిబిజెపి నాయకులు నందు నామాజి,రఘురామయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో నారాయణపేట మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగురవేసి కైవసం చేసుకోవాలని అందుకోసం బిజెపి నూతన కార్యవర్గం పటిష్టం గా పని చేయాలని బిజెప్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ పిలుపు నిచ్చారు.ఆదివారం భారతీయ జనతా పార్టీ నారాయణపేట పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ పట్టణ కమిటీని 11 గురు సభ్యులు , 40మంది కార్యవర్గ సభ్యులతో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ గారి సమక్షంలో ప్రకటించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలక వర్గం వైఫల్యాలను,రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అన్నారు.పట్టణాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి ప్రజలకు చేరువ కావాలని కోరారు. పట్టణ బిజెపి కార్యవర్గం నారాయణపేట పట్టణ బిజెపి కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శులుగా వడ్డె దత్తు, నక్క సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా పరిగి శ్రీనివాసరెడ్డి, సిద్ది విశాలాక్షి వెంకట్ రాములు, హనుమంతరావు చామకూర, చలపతి యాదవ్ లను, కార్యదర్శులుగా బాబు మేస్త్రి, జయశ్రీ విజయ నవలె, మొగులప్ప యాదవ్, కే రాఘవేంద్ర పళ్ళ, కోశాధికారిగా కల్పన రఘురామయ్య గౌడ్ లను ప్రకటించారు. ముఖ్య కమిటీ సభ్యులుగా ఉమాకాంత్, మాలే మల్లేష్, పోలమోల్ల అంజి, నీలి రవి, కురువ శీను, భీమ్ రాజ్, ఉషన్న యాదవ్,అన్వేష్, ఆకుల సత్యనారాయణ, సతీష్ సింగర్ బేస్,రాట్నం శీను, చంద్రశేఖర్ పళ్ళ తదితరు లను ఎన్నుకోన్నారు.

## కెవిపిఎస్ శిక్షణా తరగతులు విజయవంతం




**పాలమూరు మేజర్ న్యూస్:** కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు నిన్న ఈరోజు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో జరిగినాయి. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్ గా జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు వ్యవహరించారు. ఈరోజు శిక్షణ తరగతుల్లో భాగంగా సామాజిక న్యాయం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పైన క్లాసును, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి రాధాకృష్ణ బోధించారు. సామాజిక న్యాయం పేరుతో బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ, దళితులకు కొన్ని పదవులు ఇచ్చి సామాజిక న్యాయం లో ముందున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ గత అనేక సంవత్సరం నుంచి, భారతదేశంలో ఎస్సీ ఎస్టీ బీసీల సామాజిక అంశాల పైన కమ్యూనిస్టు పార్టీలు నిక్కచ్చిగా పనిచేస్తున్నాయని అన్నారు. మిగతా పార్టీలన్నీ సామాజిక న్యాయం పేరుతో దళితులను బలహీన వర్గాలను మోసం చేస్తున్నాయని అన్నారు. సంఘం కర్తవ్యాల గురించి - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య వివరించారు. విద్యాహక్కు చట్ట ప్రకారం, ప్రైవేట్ స్కూల్లో ఎస్సీ ఎస్టీలకు 25 శాతం సీట్లు కేటాయించాలని, అదేవిధంగా ప్రైవేటు స్కూల్స్ కాలేజీలలో అడ్మిషన్ పేరు రద్దు చేయాలని, అధికంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని ఈనెల 20,21 తేదీలలో మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు అప్లై చేసుకున్న ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీలకు అందరికీ ఇండ్లు ఇవ్వాలని, ఈనెల 30 తారీఖు నాడు మండల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందిర ఇండ్లలో నిజమైన లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వకుండా రాజకీయ నాయకులు నిరుపేదలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ క్లాసు నిర్వహణలో, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, ఆది విష్ణు, బాలరాజు, వెంకట్ రాములు, జిల్లా నాయకులు, మనోహర్, మొగులయ్య, ప్రసాద్, రవి పాల్గొన్నారు.

## భవనం పైనుండి దూకి వివాహిత ఆత్మహత్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** భవనం పైనుండి దూకి వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జడ్చర్ల పట్టణంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు జడ్చర్ల మున్సిపల్ 4వ వార్డు పరిధి (నేతాజీ చౌక్ సమీపంలో)ని ఓ భవంతిలో అనూష అనే మహిళ కుటుంబంతో గత కొన్నేళ్లుగా అద్దెకు ఉంటుంది. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తుందని, ఆమెకు భర్త, ముగ్గురు మగ పిల్లలు ఉన్నారని, 13ఏళ్ల క్రితం మహబూబ్నగర్ లోని ప్రేమ్ నగర్ కు చెందిన వ్యక్తితో వివాహం అయ్యిందని, అతను కారు డ్రైవర్ అని, గత కొన్నేళ్లుగా భార్యాభర్తల మధ్య సఖ్యత లోపించి తరచూ గొడవపడే వారిని సమాచారం. ఇదే విషయమై పోలీసులను వివరణ కోరగా పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

## 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న దోస్తులు




**మద్దూర్: (మేజర్ న్యూస్) :** ఆదివారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు మద్దూర్ లో 2009-2010 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూర్ లో చదివిన పదవ తరగతి విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. తాము చదివిన పాఠశాలల్లో ఈ కార్యక్రమంలో నిర్వహించడంతో పూర్వ విద్యార్థుల సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదితరు ప్రాంతాల్లో స్థిరపడిన 60 మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరయ్యారు. దాదాపుగా 15 సంవత్సరాలు విడిపోయి..మళ్లీ తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడంతో స్నేహితులు, ఉపాధ్యాయులు పరస్పరము పలకరింపుతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని సెల్ఫీ ఫోటోలు వారి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా సంతోషంగా గడిపారు. అనంతరము విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వేణుగోపాల్ బాలాజీ భాను ప్రకాష్ లాజర్ లింగప్ప దానప్ప లను పూలమాలలు వేసి శాలువాలతో పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రిటైర్డ్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు, మాట్లాడుతూ,ఆ రోజుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో అన్నింటికన్నా స్నేహం వెలకట్టలేమని పేర్కొన్నారు పూర్వ విద్యార్థులు ఇలాంటి వేదికను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లింగారెడ్డి మైపాల్ గణేష్ గంగప్ప మౌలాలి గోవిందు పందరి అశోకు అనిల్ శ్వేత మమత కవిత అపర్ణ సల్మా బేగం నవిత జ్యోతి జగదీశ్వరి ఉమాదేవి పాల్గొన్నారు.

## మంత్రి శ్రీహరిని కలిసిన జడ్చర్ల నాయకులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసులు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని జడ్చర్లకు చెందిన పలువురు నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ జడ్చర్ల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది బాలకృష్ణ, జడ్చర్ల మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, పోల రవి, బండమీది భరత్ ఉన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహిళా సంఘం అధ్యక్షురాలి గా తెలుగు రాధా ఏకగ్రీవ ఎన్నిక.

### ...మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు వెల్లడి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మేట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ అధ్వర్యంలో జిల్లా కేంద్రం లో ముదిరాజ్ మహిళా సంఘం సమావేశం జరిగినది. ఇట్టి సమావేశం లో తెలుగు రాధను జిల్లా ముదిరాజ్ మహాసభ మహిళా విభాగానికి మహిళా అధ్యక్షురాలిగా తెలుగు రాధను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నలు జిల్లా అధ్యక్షులు మేట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళా విభాగం అధ్యక్షురాలు గా ఎన్నికైన తెలుగు రాధ మాట్లాడుతూ తన పై నమ్మకము తో తనకు ఇచ్చిన ఈ భాద్యతను అంకిత భావం తో సంఘము పటిష్టంగా ఏర్పడేలా కృషి చేస్తానని అన్నారు. జిల్లా లోని ముదిరాజ్ మహిళల సాధికారత కు కృషి చేస్తానని అన్ని రంగాల్లో ముదిరాజ్ మహిళలు ముందుండే ల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం తో తనకు ఈ భాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు మేట్టుకాడి ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు ఏర్పడిన. హడాక్ కమిట్టీ ని ఒక నెలలో పూర్తి స్థాయిలో కమిటి వేస్తానానని తెలుపారు.

## జ్ఞాన వికాస భారతి సేవా విభాగం వారికి ఎన్టీఆర్ విశిష్ట అవార్డు



నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ : నట రత్న తారకరామారావు జన్మదినము పుష్కరించుకొని రెయిన్బో చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ %ష్ట్రఎ% వారు భారత వికాస పరిషత్ వేదికగా కూకట్పల్లి హైదరాబాద్ వారు నిర్వహించిన ఎన్టీఆర్ అవార్డ్స్ ప్రధానోత్సవం లో పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గన్నోజు మధుసూదన బ్రహ్మ చార్యులు ఈరోజు చేసిన చంద్రమతి ఏక పాత్రాభినయం ప్రేక్షలను కంట తడి పెట్టించింది రేబాల స్థానం నరసింహారావు బుర్ర సుబ్రహ్మణ్య శాస్త్రి విజయ రాజు దారిలో ఆడువారి పాత్రల్లో వారు జీవించారు అని అన్నారు. 1991 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహించిన నగర చతుష్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగాదాదాసాహెబ్ పాల్కెఅవార్డు గ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తమ నటి అవార్డు అందుకోవడం ముదావహమని అన్నారు. జిఎంఎస్ స్థాపించిన జ్ఞాన వికాస భారతి సంస్థ,సాంస్కృతిక రంగాల్లోనే కాకుండా సమాజసేవరంగాల్లో కూడా విశేషమైన కృషి చేస్తున్నందుకు సమాజ సేవా రంగానికి గాను నాగర్ కర్నూల్ జ్ఞాన వికాస భారతి సేవా విభాగం వారికి ఈసందర్భంగా ఎన్టీఆర్ విశిష్ట అవార్డులు సేవ విభాగం ప్రధాన కార్యదర్శి సుధారాణి ఉపాధ్యక్షురాలు ఉమా ప్రగతి కి ప్రధానం చేయడ మైనది %=ఖఅఅఎశీష% చిల్డ్రన్స్ %టవర్అజవశ్రీశ్రీ% జనరల్ సెక్రటరీ డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ జ్ఞాన వికాస భారతి వారి మట్టిగణపతులు మొక్కలు నాటుట అనాధ పిల్లాలకి చేయూత మొదలగు కార్యక్రమములు కు గాను 2025 ఎన్టీఆర్ అవార్డుకు ఎంపిక చేయనైనది అని తెలియజేసారు. పలువురు వక్తలువారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు జెమిని సురేష్ నందకిషోర్ ప్రముఖ హీరోయిన్ సోనాక్షి వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొనగా నాగర్కర్నూల్ జ్ఞాన వికాశభారతి ప్రెసిడెంట్ సంజీవగౌడ్ సభ్యులు హార్మోనిస్ట్ సునందన చారీ ఉమాదేవి గంజి ఆంజనేయులు ఆనంద్ కంచెర్ల,రవి మొదలగు వారు పాల్గొన్నారు.


## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** ఉదయం చేపల కోసం వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం జడ్చర్లలో చోటు చేసుకుంది. స్థానికుల, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని కావేరమ్మ పేట కు చెందిన న్యాయవాది గుండు తిరుపతయ్యా (57) ఆదివారం తెల్లవారు జామున జాతీయ రహదారి సమీపంలో గల నల్ల చెరువు ( మినీ ట్యాంక్ బండ్) లో చేపలు పడతనాన్ని ఇంట్లో నుంచి వెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా చెరువులో బతుకమ్మ ఆడేందుకు వేసిన మెట్ల మార్గంలో ఆయన కింద కిందకు వెళ్లగా చెరువులో కాలుకు వల చుట్టూ కోవడంతో నీటి లో పడిపోగా తలకు బలమైన గాయం కావడంతో అక్కడే చనిపోయి ఉండవచ్చునని అన్నారు. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా ఎంతకు తీయక పోవడంతో అనుమానం వచ్చి చెరువు కట్ట పై వెతకగా నీటిలో కాళ్ళు కనిపించడంతో బయటికి తీసి చూడగా అప్పటికే మరణించినట్లు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరు లేకపోవడంతో నీటిలోనే ఊపిరి ఆడక చనిపోయి ఉండవచ్చునని పేర్కొన్నారు. మృతుడి భార్య విజయ లక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ కమలాకర్ తెలిపారు.



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన కాటం ప్రదీప్ కుమార్ గౌడ్



**మదనాపురం మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రగతి భవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ ఆదివారం నాడు ప్రజా భవన్లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్కను ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బీజేపీ నాయకుడు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో బోయ వెంకటయ్య చనిపోవడంతో ఆదివారం బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతికి సంతాపం తెలుపుతూ స్థానిక పెద్దల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5000 లు ఆర్థిక సాయం పంపించారు. స్థానిక నాయకులు కాటవరం శంకర్, నేరేడు కొమ్ము మల్లేష్, నాగరాజు గౌడ్, బోయ నాగరాజు తదితరులు మృతదేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.

## ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారం

**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామంలో గల ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో 3.వ తరగతి నుంచి 10,వ తరగతి వరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో తెలుగు, మరియు ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనవని హాస్టల్ వార్డెన్ అశోక్ తెలిపారు,ఈ వసతి గృహంలో అడ్మిషన్ అయిన విద్యార్థికి ఉచిత నోట్ పుస్తకాలు,యూనిఫాం, స్కూల్ బ్యాగ్,షూ,పెట్టే, ప్లేటు, గ్లాసు, బెడ్డింగ్ మెటీరియల్, అలాగే కాస్మోటిక్ చార్జెస్ ఉచితంగా అందిస్తామని అన్నారు,విద్యార్థులకు మెనూ ప్రకారం పప్పు కూరగాయలు తో పౌష్టికాహారం అందిస్తాం, అరటిపండు, గుడ్డు, స్నాక్స్, అందిస్తాం ప్రతిరోజు ఉదయం పూట బోండా, లేదా పూరి,దోష,ఇడ్లీ, ఆదివారం నాడు చికెన్ అందిస్తామని అన్నారు,అలాగే చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అర్థమయ్యే రీతిలో విద్యను అందించేలా ఉపాధ్యాయులకు తెలియజేసి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకునేలా ప్రోత్సహిస్తామని అన్నారు, ఈ వసతి గృహంలో ఉచిత అడ్మిషన్ కొరకు ఆధార్ కార్డు, కులం, ఆదాయం, సర్టిఫికెట్ మరియు పాఠశాల బోనఫైడ్ మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ వసతి గృహాన్ని సందర్శిస్తే ఉచిత అడ్మిషన్లు అందిస్తామని అన్నారు.

## గంగిరెద్దుల విన్యాసాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గత్రెడ్డి పల్లి గ్రామంలో గంగిరెద్దుల విన్యాసాలు కనువిందు చేశాయి.ఎద్దులతో వారు సన్నాయి వాయిస్తూ నృత్యాలు చేయించారు.గంగిరెద్దులచే ఇంటింటికీ తిరుగుతూ విన్యాసాలు చేస్తూ సందడి చేశారు.ఇక చిన్న పిల్లలయితే వాటి వెంబడి పడి ప్రతి గడపకు మొక్కుతూ ఉంటే అది చూసి కేరింతలు కొడుతూ ముందుకు సాగారు.గ్రామస్థులు వారికి తమ శక్తి కొలది బట్టలు,డబ్బు,ధాన్యం తదితర వస్తువులు అందజేశారు.తెలంగాణలో గంగిరెద్దుల ఆట అనేది తెలుగువారి జానపద కళారూపం.ఇది తరతరాలుగా వస్తున్న సంప్రదాయం.

## విద్యార్థికి సన్మానించిన రజనీ సాయి చంద్



**అమరచింత, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా జేఈఈ అడ్వాన్స్ లో ఎస్సీ కేటగిరి లో 412 ర్యాంకు సాధించిన సంపత్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ రజని సాయిచంద్ సన్మానించారు. అమరచింత మున్సిపాలిటీలోని చిన్న బాలరాజు కుమారుడైన సంపత్ కుమార్ ఇటీవల జరిగిన ఆలిండియా జేఈఈ అడ్వాన్స్ లో 412 ర్యాంకును సాధించారు. అమరచింత పట్టణానికి రజిని సాయిచంద్ విచ్చేసి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి సన్మానించారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు గౌడ్, చిన్న బాలరాజు, నాయకులు నాగభూషణం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు శానవాజ్ ఖాన్, డీజే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

### గుంతల మయమైన రహదారులు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని కంసాన్పల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న దళితవాడలో రహదారి గుంతలు ఏర్పడి అధికారులు పట్టించుకోవడంలేదని సిపిఐ పేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వెంకటేష్ ఆరోపించారు. నిరసన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ధన్వాడ మండల కేంద్రంలో సీసీ రోడ్డు గుంతలమై పోయిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం నాణ్యతలేని సిసి రోడ్లు ఏర్పాటు చేసి ఆయన గుర్తు చేశారు. గుంతలు ఏర్పడి గత నెల రోజులు గడుస్తున్న మండల అధికారులు గానీ జిల్లాస్థాయి పంచాయతీరాజ్ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. రెండు రోజుల్లోపు గుంతలను పూర్తి చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో రోడ్డు పై రాస్తారోకో కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు,మల్లేష్,రాజు, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్



**కృష్ణ మేజర్ న్యూస్ :** యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతిక ద్వారా వ్యవసాయ సాగు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తునట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం మండలంలోని రైతు వేదికతో పాటు చేగుంట,ముడుమాల్ రైతు వేదిక భవనంలో మధ్యాహ్నం 3 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి పాల్గొని యూనిట్లను ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులతో పంటల యాజమాన పద్ధతులు వ్యవసాయంలో నూతన సాంకేతికతలు , పంటలలో వచ్చే చీడపీడలు సమస్యల పరిష్కారానికి సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాబట్టి మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ఆయా గ్రామాల రైతు వేదికలో నిర్వహించే రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు పాల్గొని వ్యవసాయ నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకోని అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

## పాము కాటు తో కడేద్దు ఎద్దు మృతి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉట్కూరు మండలంలోని అమీన్ పూర్ గ్రామంలో శనివారం రాత్రి సమయంలో బడాల లక్ష్మి కు చెందిన కద్దెద్దు పాము కాటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు దాదాపుగా ఎద్దు విలువ 80 వెలు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు అట్టి రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

## రైతులకు ఇబ్బందిగా ఉన్న కంప చెట్లను తొలగించిన బక్క గాంధీ



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్యుతపురం గ్రామం లో చింతల చెరువు కట్ట పైన దారి పొడవున ఉన్న కంప చెట్లు రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండడం తో బీజేపీ సీనియర్ నాయకులు బక్క గాంధీ గ్రామ అధ్యక్షులు చేవ్వా సాయిలు గారి సహాయం తో %జీజదీ% తో తొలగించారు. కంప చెట్లు తొలగించినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పార్థసారథి గౌడ్, ఉప్పరి శేఖర్, ముమ్మాల్లా దస్తగిరి, గవ్రగాళ్ళ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సుపరిపాలన పై మండల స్థాయి సమావేశం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ 11 సంవత్సరాల ప్రభుత్వం సుపరిపాలన పైన మండల కార్యశాల నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంజీవ్ గౌడ్ మరియు మండల్ ప్రబరీ సాయిబన్న మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొనడం జరిగినది. మండల అధ్యక్షులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నిరంతరము దేశం కోసం పనిచేస్తున్నాడు. కాబట్టి కార్యకర్తలు శక్తి వంచన లేకుండా నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునివ్వడం జరిగినది అన్నారు. మండల్ ప్రభారి సాయిబన్న మాట్లాడుతూ ప్రతి బూతులో పార్టీ పటిష్టం చేయాలని మోడీ తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీని పటిష్టం చేయాలని సూచించారు.అందులో భాగంగా మండల బాడీ కమిటీ అనౌన్స్మెంట్ చేయడం జరిగింది.మరియు శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల్ మాజీ అధ్యక్షులు సత్య నారాయణ మరియు జిల్లా కార్యదర్శి గోపాల్ రావు ,స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ,చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వెంకటయ్య ,సీనియర్ నాయకులు సురాపురం వెంకటయ్య ,జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు అబ్దుల్ నబి,మండల్ దళిత మోర్చా అధ్యక్షులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి మోక్షం ఎప్పుడు.?
### -బీఆర్ఎస్ యువ నాయకులు భీమ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా దరఖాస్తులను స్వీకరించినప్పటికి రాజీవ్ యువ వికాసానికి మోక్షం ఎప్పుడని మండలంలోని కున్సి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మ్యాకల్ భీమ్ ఆరోపించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాల పేరిట దగా చేసిందని ధ్వజమెత్తారు. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా యువతి ,యువకులు దాదాపు 16.22 లక్షల పైచిలుకు మంది నిరుద్యోగులు సాయం కోసం దరఖాస్తు చేసుకున్న ఫలితం లేదని వాపోయారు. యువ వికాస పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు జూన్ 2, 2025 నాటికి మంజూరు పత్రాలు అందజేస్తామని ప్రభుత్వం తొలుత ప్రకటించిన ఊహించని అడ్డంకులతో అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. ఈ ఆలస్యం పథకం కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది దరఖాస్తుదారుల్లో అయోమయాన్ని, భవిష్యత్తుపై ఆందోళనను రేకెత్తించిన నేటివరకు యువ వికాసం పథకం పై కాంగ్రెస్ ప్రభుత్వం ఉసెత్తకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత కల్పిస్తామంటూ మాయమాటలు చెప్పి చివరకు చేయి దులుపుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమలు కాని హామీలు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ నెంబర్ వన్ అని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్ని భీమ్ విమర్శించారు. నిరుద్యోగులకు ఆర్థిక చేయూతను అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పరిపూర్ణంగా అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు భీమ్ డిమాండ్ చేశారు.

## సూర్య చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం తీలేరు గ్రామంలో ఈ నెల 17వ నుంచి నిర్వహించే శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవాలకు సూర్య చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం చుట్టుముట్టు వర్షాకాలంలో భక్తులు ఇబ్బందులు గురికాకుండా గుంతలు ఏర్పడకుండా రోడ్డు మరమ్మతులు చేయించి మోరని వేయించడం జరిగింది. గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు సూర్యచంద్ర పౌండేషన్ అధినేత ఎస్ మోహన్ రెడ్డి ని అభినందిస్తూ కృతజ్ఞలు తెలిపారు.

# 18 నెలలు పాలనలో పేట అభివృద్ధి ఏది? అక్రమాలు భూకబ్జాలు ఇసుక దందాలు తప్ప?

**- తక్షణమే జిల్లా కేంద్రంలోనే వైద్య సేవలు ప్రారంభించాలి లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం?**
**- విలేఖర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** 18 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రత్యక్షంగా చూస్తున్న కబ్జాలు, కమీషన్లు, కహానీలు తప్ప 18 నెలల కాంగ్రెస్ పాలనలో నారాయణపేట నియోజకవర్గం లో ఒక్కటంటే ఒక్కటి కొత్తగా అభివృద్ధి పని జరిగిన పాపాన లేదనీ నారాయణ పెట్ మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి ఆదివారం విలేఖర్ల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మంజూరు చేయించుకుని వచ్చిన వాటిని ఇక్కడి నుంచి పోకుండా కాపాడుకోలేక పోవడం ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి వస్తుందని నారాయణపేట ప్రజలు కలలో కూడా ఊహించి ఉండ లేరన్నారు మెడికల్ కళాశాల అనుమతులు తీసుకుని వచ్చింది నేనే అని చెప్పుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే తీర నారాయణపేట నుంచి ఆసుపత్రి తరలించిన తర్వాత ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకత దృష్ట్యా గత ఎమ్మెల్యేనే జిల్లా ఆసుపత్రి దూరంగా ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే చెప్పడం చూస్తుంటే "ఎక్కితే నీ మంత్రం ఎక్కకుంటే నా మంత్రం అన్నట్లుంది నేను గౌరవంగా చెప్పుకుంటున్న జిల్లా ఆసుపత్రి తీసుకువచ్చిందే నేనే, మెడికల్ కళాశాల తీసుకువచ్చిందే నేనే నారాయణపేట పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా మెడికల్ కళాశాల, నర్సింగ్ కలశాల మరియు జిల్లా ఆసుపత్రి ఏర్పాటుకు పెద్ద మొత్తంలో అనువైన స్థలాలు లేకపోవడంతో అప్పంపల్లి వద్ద అనుకూలంగా ఉన్న స్థలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లా ఆసుపత్రికి మంజూరు చేయించిన ఘనత బిఆర్ ఎస్ పార్టీదే అన్నారు నా అయంలో మెడికల్ కళాశాల పనులు కూడా పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం ఉన్న ఏరియా ఆసుపత్రి స్థానంలో ప్రసవ మరియు చిన్న పిల్లల ఆసుపత్రి కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు గారికి లేఖ కూడా అందించడం జరిగిందన్నారు ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వంలో మంజూరైన ప్రసవ మరియు చిన్న పిల్లల ఆసుపత్రిని పట్టణంలో అందరికీ సౌకర్యంగా ఉండే ఏరియా ఆసుపత్రి స్థానంలో కాకుండా జిల్లా ఆసుపత్రి సమీపంలో నిర్మించడం వల్ల గర్భిణీ మహిళలు, బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా అక్కడ నిర్మిస్తున్న భవనం ఇతర వాటికి కేటాయించి, నారాయణ పేట లోని ఏరియా ఆసుపత్రి లో ప్రసవ మరియు చిన్న పిల్లల ఆసుపత్రి భవనం నిర్మించాల్సిన అవసరం ఎంతో ఉంది అని జిల్లా ప్రజల తరపున డిమాండు చేస్తున్నామన్నారు. జిల్లాకు మెడికల్, జిల్లా ఆసుపత్రి మంజూరిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే నారాయణపేట పట్టణంలోని 54వేల 943వందల జనాభాకు అనుగుణంగా అప్పట్లోనే ఉన్న రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లుగా అప్ గ్రేడ్ సెంటర్లుగా మార్చి పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించాలని 18 జూలై 2019లోనే తెలంగాణ ప్రభుత్వ హెల్త్ కమీషనర్ కు స్వయంగా నేను లేఖ రాశమన్నారు అంతే కాకుండా ఉన్న ఫలంగా నారాయణపేటలో కనీసం ఓపీ సేవలు కూడా లేకుండా మొత్తం ఆసుపత్రిని తరలించడం చాలా దారుణమని అయన అన్నారు శిథిలావస్థకు చేరిన ఏరియా ఆసుపత్రిని పక్కన పెట్టి, తాత్కాలిక భవనంలో ఓపి సేవలు కొనసాగిస్తే పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఆస్పత్రి విషయం ఒక ఎత్తు అయితే గత 18 నెలల కాలంలో ఒక్క రూపాయి కూడా కొత్తగా తీసుకవచ్చి అభివృద్ధి చేసిన దాఖలు లేదు సరే కదా తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నియోజకవర్గాన్ని తీసుకువచ్చిన అభివృద్ధి పనులు ఇతర నియోజకవర్గాలకు తరలి వెళ్తుంటే కనీసం ఆపకపోవడం ఎమ్మెల్యే చేతకానితనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మంత్రులు, అధికారులు ఉండేందుకు కొత్త జిల్లాలో ప్రత్యేకంగా అతిథి గృహం లేకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.4 కోట్లతో ఆధునాతన అతిథి గృహం (నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు చేయించి, టెండర్ కూడా వేయించడం జరిగిందిన్నారు ఇట్టి అతిథి గృహంను రద్దు చేసి కొడంగల్ నియోజకవర్గానికి తరలించుకొని వెళ్తే ఎమ్మెల్యే నుంచి నో అబ్జెక్షన్ కోయిలకొండ మండలం రామకొండ దేవాలయ అభివృద్ధికి తాను ఎమ్మెల్యేగా ఉన్న హాయంల 10 కోట్ల నిధులు వెనక్కి వెళ్తే అడ్డుకున్న దాఖాలు లేదు. ఈ విషయం కొయిల్ కొండ ప్రజలకు గమనిస్తున్నారనీ ఆయన అన్నారు జిల్లా కేంద్రములో సంత్ సేవలాల్ మహారాజ్ భవన్ నిర్మాణానికి తెచ్చిన స్థలం కోటి రూపాయల నిధులు కూడా వెనక్కి వెళ్తే ఈ రోజు వరకు ఎమ్మెల్యే పట్టించుకొన్న పరిస్తితి లేదు ఈ విషయాన్ని కూడా నా బంజారా సోదర సోదరిమణులు గుర్తిస్తున్నారన్నారు. 18 నెలలు అవుతున్న జిల్లా ఎస్పీ ఆఫీసు పనులను, స్టేడియం నిర్మాణ పనులను ఇప్పటివరకు మొదలు పెట్టకపోవడం ప్రజాపాలనకు నిదర్శనం అనుకోవాలా?40 లక్షల రూపాయల రాయల్టీ డబ్బులను తూముల మరమ్మత్తు పేరిట సాక్షాత్తు ఎమ్మెల్యే పి. ఏ పేరిట డ్రా చేసుకున్నారని పత్రికలో వస్తే ఈ రోజు వరకు జిల్లా కలెక్టర్ గారు విచారణకు ఆదేశించకపోవడం ప్రజా పాలన కు నిదర్శనం అనుకోవాలా.?నియోజకవర్గంలో ఎక్కడ భూముల పంచాయతీలు ఉన్నా, ఎక్కడ భూములు కబ్జా చేసినా ప్రధానంగా కాంగ్రెస్ నాయకుల పేర్లు వినిపిస్తున్నాయి. ఇది కూడా ప్రజా పాలనలో భాగం అనుకోవాలా?నియోజకవర్గంలో అడ్డు అదుపు లేకుండా మట్టి, ఇసుక, ఒండ్రు తువ్వుతున్నారు. దీని వెనుక కూడా కాంగ్రెస్ నాయకులే ఉన్నారు. అధికారంలో ఉంటే ఏదైనా చేయవచ్చా. ఇది కూడా ప్రజా పాలనలో భాగం అనుకోవాలా ?మరికల్ లో పివి నరసింహ రావ్ వెటర్నరీ యూనివర్సిటీ ఏర్పాటు 50ఎకరాలు స్థలం ఎంపిక చేసి పెట్టినప్పటికీ, దానిని మంజూరి చేయించుకొని రాకపోవడమే కాకుండా ఇక్కడి నుంచి వెటర్నరీ యూనివర్సిటీ తరలి వెళ్తే అడ్డుకోక పోవడం ఎమ్మెల్యే చేత కానీ తనంగా చెప్పవచ్చు .తన హాయంలో తీసుకువచ్చిన నిధులు ఎన్ని వెనక్కి వెళ్ళాయనేది గ్రామాల వారీగా కూడా వివరాలు సేకరించి, ప్రజల ముందు ఉంచుతాం, అసమార్థత కాంగ్రెస్ పాలన తీరును ఎండ కడుతమన్నారు నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలు తనకు రెండు కళ్ళ వంటివి అని, కొడంగల్ కు ఎన్ని నిధులు వస్తాయో అన్ని నిధులు నారాయణపేట కూడా ఇస్తానని ఎన్నికల సమయంలో చెప్పిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం మాత్రం ఒక కన్నుకే పెద్ద పీట వేస్తూ రెండో కన్ను ను పొడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే ప్రశ్నించకపోవడం సరైనది కాదన్నారు. "పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంఖ్యలు తప్ప" అన్నట్లుగా నారాయణపేట నియోజవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే అధిష్టానంతో పోరాటం చేయాలని నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందంటే అందుకు బిఆర్ఎస్ కూడా మద్దతు తెలుపుతుందన్నారు నేను ఎమ్మెల్యే అయిన తర్వాతనే సైనిక్ స్కూల్ కోసం నారాయణ పేట మండలం లోకపల్లి వద్ద 50 ఎకరాల స్థలం ఎంపిక చేసి, అధికారుల ద్వారా సర్వే చేయించి కేంద్రానికి పంపించడం జరిగింది. అంతే కాకుండా ఈ విషయం పై తమ పార్టీ మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి చాలా సార్లు కేంద్రంలోని బీజేపీ దృష్టికి తీసుకువచ్చిన విషయం కూడా ఈ సందర్భంగా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు .అప్పటి కలెక్టర్ రోనాల్డ్ రోస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అక్కడి నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది అయినప్పటికీ ఇతర ప్రాంతాలకు సైనిక్ స్కూల్ మంజూరు చేసిన కేంద్రం నారాయణ పేట జిల్లా పై వివక్ష చూపడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఈ విషయంపై స్థానిక బీజేపీ నాయకులు కేంద్రం పై వత్తిడి చేయకపోవడం పైగా బిఆర్ఎస్ పై నిందనలు మోపడం ఎంత వరకు సమంజసమో ప్రజలు తెలుసు కోవాలన్నారు కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పెద్ద చింతకుంట చెరువులో పడి వ్యక్తి మృతి

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన డి.వెంకటేష్( 46) ఆదివారం ఉదయం పూల కోసం వెళ్లగా చెరువులో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మరికల్ పోలీసులు తెలిపారు.



# ఉచిత కంటి ఆపరేషన్



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 26న గురువారం ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

## ఈ నెల26న గురువారం నాడు నాగర్ కర్నూలు లో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం..

**నాగర్ కర్నూలు, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 26-06-2025 న గురువారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పట్టణ కార్యదర్శి మస్లమని



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ పట్టణ కార్యదర్శి మస్లమని డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీ లోని మార్క్స భవనంలో విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రములో అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. జూన్ రెండవ తేదీ నుండి ఇందిరమ్మ ఇండ్లు, రాజు యువ వికాసం ద్వారా రుణాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను బయటపెట్టడం లేదని పేర్కొన్నారు. మహిళలకు 2500 రూపాయలు, ఆడపిల్లలకు స్కూటీలు, పెన్షన్లను పెంపు చేస్తామని కూడా ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన ఆందోళన చెందారు. అమరచింత మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న మండల కేంద్రానికి జూనియర్ కళాశాలను మంజూరు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మండల కేంద్రానికి జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే ప్రజా ఆందోళన కార్యక్రమాలను చేపట్టుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు సి.రాజు, మండల కార్యదర్శి కే. రాజన్న, పట్టణ నాయకులు సామెల్, ఆనంద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ భీమా పత్రాలు పంపిణీ.

**-కార్యకర్తలకు అండగా జనసేన.**
**- మెగా ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు బోయ జమ్మన్న**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** నల్లకుంట వాల్మీకి భవన్ లోని తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు మెగా ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు బోయ జమ్మన్న గారి అధర్వంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం 5లక్షల ప్రమాద భీమా పత్రాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన అంజి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా బోయ జమ్మన్న మాట్లాడుతూ... జనసేన పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటూ జనం కోసం తామున్నాం అనే ధైర్యం నింపుతూ ఎన్నో ప్రజా సమస్యలపై గళమెత్తి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జనసేనాని పవన్ కళ్యాణ్ అడుగుల్లో నడుస్తూ ఆశయాల ప్రయాణాన్ని సాగిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. జనసేన సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతీ జనసైనికుడికి క్రియాశీలక సభ్యత్వ కార్డ్, ఇన్సూరెన్స్ కాపీతో పాటుగా జనసేన పార్టీ అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అందించిన సందేశం లేఖను జనసైనికులకు పంపిణీ చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5లక్షలు ప్రమాద బీమా అందించే భరోసా అందిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు బోయ జమ్మన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత జిల్లా ఉపాధ్యక్షుడు రఘు, ప్రధాన కార్యదర్శి సిద్దు,కోశాధికారి గంజిపేట పరుశ,కొండేరు శేఖర్, వీట్లపురం వెంకటేష్, పెంచికలపాడు రంగస్వామి,గట్టు నరసింహులు,ఎర్రవల్లి మెట్రో, ఎర్ర మట్టి వీధి అనిల్, కిట్టు, బసవరాజ్ తదితర జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె, నాగల్ కదుమూర్, నందిమల్ల లో ఉన్న రైతు వేదికలలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చే వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని మండల వ్యవసాయ అధికారి అరవింద్ తెలిపారు. మండల పరిధిలోని రైతులందరూ ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై, రైతు బంధు, రైతు భరోసా పథకాలపై ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రైతు భరోసా పథకం చివరి తేదీ ఈనెల 20వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. భూభారతి పోర్టల్ లో ఉన్న పట్టాదారుల డేటా, రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించుటకు ప్రభుత్వం వానాకాలం 2025 -26 గాను అమలు చేయుటకు ప్రణాళికను రూపొందించిందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులందరూ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ సేవింగ్ ఖాతా జిరాక్స్, దరఖాస్తు ఫారం తో మండల వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని ఆయన కోరారు.



# విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గం ఎన్నిక..

**- జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన అల్లూరి ఫణి మోహన్ రావు.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గాన్ని ప్రాంత ఉపాధ్యక్షులు జగదీశ్వరయ్య ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులుగా అల్లూరి ఫణి మోహన్ రావు,ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్,కోశాధికారిగా బి. ఆనంద్,ఉపాధ్యక్షులుగా బ్రహ్మేశ్వర్ రెడ్డి మాణిక్య వెంకటేశ్వర్,మరిడి శ్రీకాంత్,జయశ్రీ ని ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్ రెడ్డి, మనోజ్ రెడ్డి, వెంకటేష్, మరియు మల్లేశ్వర రెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా విశ్వహిందూ పరిషత్ వివిధ ఆయామాలకు సంయోజకులుగా మల్లికార్జున సాక్ రే, తిరుపతి మణి, విజయ్ కుమార్, వెంకటేష్, శేషగిరిరావు, రంగనాయకులు, రవీంద్ర సింహాచార్య,భాను ప్రకాష్ మరియు విశేష సంపర్క ప్రముఖ్ గా అల్లూరి రాము విశ్వసంపర్ ప్రముఖ్ గా ఈశ్వరయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న మందకృష్ణ మాదిగ కు జరిగిన సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**- వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు తిరుపతమ్మ.**




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈనెల 19వ తారీఖు నాడు హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకి జరిగే సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు తిరుపతమ్మ వికలాంగులకు పిలుపునిచ్చారు. అచ్చంపేట వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 19వ తారీఖు నాడు హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా వికలాంగుల సంఘం తరఫున సన్మాన కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వికలాంగులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సమస్యల పైన ఓట్లు వచ్చినప్పుడే ఓట్ల కోసం వికలాంగుల గురించి మాట్లాడుతున్నారు తప్ప ఓట్లు లేనప్పుడు వికలాంగుల సమస్యల పైన ఏ పార్టీ వాళ్లు కూడా మాట్లాడడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర ఓట్ల కోసం 6000 పింఛను చేస్తామని హామీ ఇచ్చారు కానీ 18 నెలలైనా ఇంతవరకు చెప్పినటువంటి హామీని అమలు చేయలేదని విమర్శించారు. ప్రతి వికలాంగునికి అంత్యోదయ కార్డు ఇవ్వాలని,వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, వికలాంగుల శాఖను ప్రత్యేకంగా చేయాలని అన్నారు%ఎ% వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ప్రకారంగా అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.వీల్ చైర్లు, స్కూటీలు, సంక కర్రలు, ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం నుండి నాగమ్మ, ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు నాగార్జున, వికలాంగులు నిరంజన్, రమేష్ రెడ్డి, మల్లేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను అరికట్టాలి.
### పి డి ఎస్ యు నాయకులు డిమాండ్



**మద్దూర్: (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసి , ఫీజుల దోపిడీని అరికట్టాలని పిడిఎస్ యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండ అంజి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు పునః ప్రారంభించిన ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మి షన్లను చేసుకున్నారని అన్నారు. అటు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికల కోసం బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఆలోపే వీలైనంత ఎక్కువగా అడ్మిషన్లు సేకరించాలని లక్ష్యంతో ప్రయివేట్ యజమాన్యాలు పరుగులు తీస్తున్నారు. పాఠశాల ప్రారంభమయ్యే నాటికి సరిపడా విద్యార్థులను నింపుకునే పనిలో నిమగ్నమయ్యారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రు లకు ఫోన్ల మీద ఫోన్లు చేస్తున్నారని ఆరోపించారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నారని, కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబం లో ప్రైవేటు పాఠశాల అయితే రూ. 40వేలు పైగా ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. విద్యార్థుల తల్లిదండ్రులు నోట్ల కట్టలతోనే పాఠశా లలకు వెళ్లవలసి వస్తుందని అన్నారు. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ. 25 నుంచి 40 వేల వరకు ప్రైవేటు పాఠశాలలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. తరగతి పెరిగే కొద్దీ పీజుల భారం కూడా పెరుగుతూ పోతుందని, పుస్తకాలు, యూనిఫామ్స్ ఇలా అన్నింటికీ వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఇంట్లో ఇద్దరు పిల్లలుంటే ప్రస్తుతం కొంత ఫీజు కట్టి, పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే సుమారు రూ. 30వేల నుంచి రూ. 40 వరకు ఖర్చు చేయవలసి వస్తోంది. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల కోసం ఆలోచనలో పడ్డారు. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా, సామాన్యులు, చిరుద్యో గులకు పెనుభారంగానే ఉంటోందని, ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్నా మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి అని అన్నారు. ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయానికి వెళ్లేవారు. ప్రయివేట్ విద్యా వ్యాపారం రాకతో తల్లిదండ్రులు నోట్లకట్టలతో అక్కడికి వెళ్లాల్సిన పరిస్థితులు వచ్చాయని, గడిచిన పదేండ్లలో వందలు వేలుగా ఫీజులు పెంచారని, ప్రైవేటు పాఠశాలంటే చాలు వేలల్లోనే ఫీజుల మాట వినిపిస్తోంది. ఎల్కేజీ, యూకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారని అన్నారు. తమ పిల్లలు తమరా కాకుండా.. మంచిగా జీవితంలో స్థిరపడాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు వారికష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలి, ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలి, ఫీజుల పేరిట దోపిడీ చేస్తున్న యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల ఆవరణలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, టై,బెల్ట్స్, ఇతర సామగ్రి విక్ర యిస్తు విద్యను వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజులను నోటీసు బోర్డులో ప్రద ర్శించాలి. భవిష్యత్తు ఉందని పిల్లల చదువులకు,పెట్టుబడులకు తల్లిదండ్రుల కష్టాలు ప్రయివేటు పాఠశాలల ఫీజులను ప్రభుత్వం నియంత్రించాలి. ప్రయివేట్ పాఠశాలలో పది, ఇంటర్ చదివిన టీచర్లే..డ్రెస్, టై, బెల్ట్ పాఠశాలల్లోనే తీసుకోవాలని ఒత్తిళ్లుకు గురి చేస్తున్నారని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్, బెల్టు తమ పాఠశాలల పేరే ఉండాలనే, నిబంధనలు పెట్టే ఆయా విద్యా సంస్థలు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలతో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం లో పలు కార్యక్రమాలో పాల్గొన్న మాజీ మంత్రి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం రోజు వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మండలం, గుమ్మడం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ,బిఆర్ ఎస్ పార్టీ విభాగానికి చెందిన భువనేశ్వర్ రెడ్డి తల్లి కీ"శే" శోభమ్మ దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించిన పాల్గొన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పెబ్బేరు మండలం, యపర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్యం బాగాలేదని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్తితి తెలుసుకొని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు వనం రాములు బిఆర్ఎస్ నాయకులు సత్య రెడ్డి పెద్దింటి వెంకటేష్ సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ , మాజీ ఎంపీటీసీ శివశంకర్ గౌడ్ మజీద్ యాపర్ల ఆనంద్ హరి ప్రసాద్ రెడ్డి గట్టయ్య మద్దిలేటి నవీన్ నర్సింహ మూర్తి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న సాయిచంద్ విగ్రహావిష్కరణ
### - సాయిచంద్ ఆశయాలను కొనసాగించాలి
### .. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ రజిని సాయిచంద్



**అమరచింత, మేజర్ న్యూస్:** ఈనెల 29న తెలంగాణ సాధన ఉద్యమకారుడు, కళాకారుడు అమరుడు వేద సాయిచంద్ యొక్క వర్ధంతి సందర్భంగా అమరచింత మున్సిపాలిటీలో విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ రజిని సాయిచంద్ తెలిపారు. ఆదివారం అమరచింత పట్టణానికి రజని చేరుకొని బీఆర్ఎస్ నాయకులతో కలిసి సాయిచంద్ యొక్క విగ్రహావిష్కరణకు స్థల సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో ప్రజలను చైతన్య పరిచిన సాయిచంద్ ఆశయాలను కొనసాగించుటకు తన వంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సాయిచంద్ యొక్క అభిమానులు, కళాకారులు, ప్రతి ఒక్కరు ఆశయాలను కొనసాగించుటకు ముందుకు రావాలని రజిని సాయిచంద్ పిలుపునిచ్చారు. ఈనెల 29న సాయిచంద్ వర్ధంతిని పురస్కరించుకొని బస్టాండ్ సెంటర్ లో దివంగత సాయిచంద్ విగ్రహావిష్కరణ తో పాటు హై స్కూల్ గ్రౌండ్ లో బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు రజని సాయిచంద్ తెలిపారు. అమరచింత లో జన్మించిన సాయిచంద్ ఇక్కడి నుంచి ఉద్యమ బాటలో పోరాటం చేసి కళారూపాలలో శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై కళారూపాలలో ప్రజలను చైతన్యపరిచిన ఉద్యమ కారుడైన సాయి చందు యొక్క ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. సాయిచంద్ విగ్రహావిష్కరణ, బహిరంగ సభకు రాష్ట్ర మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ముఖ్య నాయకులు నలుమూలల , పలువురు కళాకారులు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నట్లు ఆమె పేర్కొన్నారు , సాయిచంద్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ బహిరంగ సభ స్థలాన్ని ఆమె పరిశీలించారూ. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నరసింహ గౌడ్, నాయకులు నాగభూషణం గౌడ్, రమేష్ ముదిరాజ్, జయసింహ రెడ్డి, సుజేందర్ బాబు, లెనిన్, షానవాజ్, సత్యనారాయణ, గోపాల్ నాయక్, డీజే శేఖర్, తెలుగు రమేష్, శంకర్ నాయక్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి సిపిఐపట్టణ కార్యదర్శిగా రమేష్ ఎన్నిక



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి సిపిఐ పట్టణ కార్యదర్శిగా జే రమేష్ ఎన్నికయ్యారు. వనపర్తి సిపిఐ ఆఫీస్ లో వనపర్తి టౌన్ మహాసభలో రమేష్ ను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా ఎన్నిక కావడం ఇది రెండవసారి. సహాయ కార్యదర్శిగా గోపాలకృష్ణ ఎన్నికయ్యారు. 9 మంది సభ్యులతో పట్టణ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. పట్టణ కమిటీ సభ్యులుగా ఎర్రకురుమన్న, చిన్న కుర్మయ్య, శివ, పృధ్వినాదం, జయమ్మ, ఎత్తం మహేష్, నరేష్ లను ఎన్నుకున్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెన్నూరు గ్రామ శివారులో ఉన్న వెనికి తాండాకు చెందిన మూడవ మంగమ్మ (48) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన తో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసులు ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవత అద్భుతం రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాశీనాథ్ అంబ్రియా నాయక్ రవి నాయక్ మోతిలాల్ తదితరులున్నారు.

## దేశంలో సిపిఐ పాత్ర లేని పోరాటం లేదు: విజయ రాములు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** దేశంలో సిపిఐ పాత్రలేని పోరాటం లేదని, ఎర్రజెండాను ఎవరు అంతం చేయలేరని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు అన్నారు. ఆదివారం వనపర్తి సిపిఐ ఆఫీస్ లో వనపర్తి టౌన్ మహాసభ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి కే విజయ రాములు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.. దేశంలో సిపిఐ ఆవిర్భవించిన వందేళ్ళలో దేశ స్వాతంత్రం కోసం, తెలంగాణ విముక్తి కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ పోరాడి విజయం సాధించింది అన్నారు. కష్టజీవుల పక్షాన చట్టసభల్లో బయట పోరాటాలు సాగించి అనేక చట్టాలను సాధించిందన్నారు. సిపిఐ పోరాటంతోనే భూసంస్కరణ, పేదలకు ఇండ్లు పింఛన్లు వంటి పథకాలు వచ్చాయన్నారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని కొందరు అంటున్నారని ఎర్రజెండా శాశ్వతం అన్నారు. ప్రపంచంలో దేశంలో కష్టజీవుల శ్రమ దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుంది అన్నారు. దేశంలో రాష్ట్రంలో పాలకులు ఇచ్చిన హామీల అమలుకై పోరాడాలి అన్నారు. వనపర్తి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లోకి వార్డుల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పోరాడితేనే పార్టీ విస్తృతం అవుతుందన్నారు. అందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కోరారు. పట్టణ కార్యదర్శి రమేష్,సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య ప్రతినిధులు చిన్న కురుమయ్య, పృథ్వినాదం, జయమ్మ, శిరీష, శ్రీదేవి, వెంకటమ్మ, ఎత్తం మహేష్, శాంతయ్య, విష్ణు, చందు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక పక్షపాతి.. మహాకవి శ్రీశ్రీ
### - 'తెలంగాణ సాహితి' ఆధ్వర్యంలో విజయవంతమైన శ్రీశ్రీ సాహిత్యంపై సదస్సు - కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్ న్యూస్:** కార్మికుల, శ్రామికుల పక్షాన నిర్భయంగా నిలిచి, ప్రభుతను ప్రశ్నించిన శ్రామిక పక్షపాతి మహాకవి శ్రీశ్రీ అని వక్తలు డా. పరిమళ్, బాదేపల్లి వెంకటయ్య గౌడ్ లు అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాహితి మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ వాగ్దేవి జూనియర్ కళాశాల సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీ సాహిత్యం – ప్రాసంగికత, 75 సం౹౹ల మహాప్రస్థానం పై సదస్సు లో వారు ముఖ్య వక్తలుగా వారు ప్రసంగించారు. సామాజిక దృక్పథంతో సామాన్యుల పక్షాన నిల్చిన అరుదైన కవి శ్రీ శ్రీ అని వారు కొనియాడారు. శ్రీశ్రీ స్ఫూర్తిదాయక మహా ప్రస్థానం ఎందరినో కవులుగా మార్చి కొత్త ఒరవడికి నాంది పలకినట్లు వారు పేర్కొన్నారు. శ్రీశ్రీ సాహిత్యాన్ని నిరంతరం పటించాల్సిన ఆవశ్యకతను వారు కూలంకశంగా వివరించారు. తెలంగాణ సాహితి సలహాదారులు తుమ్మల భాస్కరయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో తె. సా. నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వహీద్ ఖాన్, విద్యావేత్త సురభి జగపతి రావు, తె. సా. మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాజా మైనద్దీన్, కొప్పోలు యాదయ్య, కార్యదర్శులు కాళిదాసు, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా జరిగిన కవి సమ్మేళనంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు కవులు తమ కవితా గానంతో అలరించారు.

## మాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
### టీం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూమర్ల నిరంజన్



**పాలమూరు మేజర్ న్యూస్:** మాల విద్యార్థులు విద్యా రంగంలో అంచలంచలుగా ఎదిగి ఉత్తమ ఫలితాలు సాధించాలి అని టీం రాష్ట్ర ఉపాధ్యక్షులు దోమార్ల నిరంజన్ రాష్ట్ర మాల సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కన్వీనర్ సర్వయ్య పిలుపునిచ్చారు ఆదివారం టీం ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవో భవన్లో టీం జిల్లా అధ్యక్షులు రమాకాంత్ అధ్యక్షతన జరిగిన పదవ తరగతి మాల విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన విధంగా బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందడానికి విద్య ఒక్కటే వజ్రాయుధమని కాబట్టి విద్యకు మొదటి ప్రాధాన్య తేవాలని వారు అన్నారు విద్య ద్వారా ఒక బీదవాని కుమారుడు ధనవంతుడిగా ఒక గుమస్తా కుమారుడు కలెక్టర్గా డాక్టర్ గా ఇంజనీర్ గా ఒక సామాన్యుడి కుమారుడు ప్రపంచ దేశాలు గుర్తించే గూగుల్ సీఈఓ సుందర పిచ్చై, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యమ్ నాదెండ్ల లాగా ఎదగవచ్చని అన్నారు. గ్రామాల్లో మాల పెద్దలు యువకులు ప్రతి కుటుంబంలోని పిల్లలను పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు అనంతరం పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను జ్ఞాపిక శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఇదే సందర్భంగా సామాజిక సేవ చేసిన సంఘ సభ్యులను సన్మానించారు ఈ కార్యక్రమంలో టీం ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ కోశాధికారి ఆంజనేయులు సలహాదారులు కృష్ణయ్య పార్థసారధి సురేందర్, అడ్వైజర్ కృష్ణ, సంఘ బాధ్యులు కాళిదాస్, అశోక్,రవి కుమార్,మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరుకు సన్నాహాలు


**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 15):**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నెల చివరిలోపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని అధికార పార్టీ చెబుతుంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, భూ భారతి లాంటి పథకాలు ప్రవేశపెట్టింది. ఈ పథకాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్ని కల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందని అన్ని పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి.

**-రాజుకుంటున్న రాజకీయ సెగ**

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించే అవకాశం ఉండటంతో అధికార పార్టీ సన్నాహాలు చేస్తుంది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ ల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తు న్నారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యలతో పాటు తాత్కాలికం గా చేపట్టే పనులపై ఆరా తీస్తున్నారు. ఈ మేరకు సంబంధి త అధికారులతో సమీక్షా సమావే శాలు నిర్వహించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు సూచిస్తు న్నారు. స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ప్రతిపక్షాలు సైతం అధికార పార్టీ ఇచ్చిన హామీలపై ప్రత్యేక దృష్టి సారించి, విమర్శలతో హోరెత్తిస్తోంది. ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. అధికార, విపక్షాలు స్థానిక ఎన్నికల సమరానికి సై అంటుండటంతో గ్రామాలు, పట్టణాల్లో రాజకీయ సెగ రాజుకుంటుంది.

**-ఎన్నికలకు సిద్ధం**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం వేగం పెంచింది. తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసిన అధికారులు, మిగిలిన పనుల్లో వేగం పెంచారు. షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికలు నిర్వహిం చేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. కొడంగల్ నియోజకవర్గంలో 205 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామ



పంచాయతీ పోరులో అధికార, ప్రతిపక్ష పార్టీలు సత్తా చాటాలని సన్నధం అవు తున్నా యి. ప్రభుత్వం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల వివరాలు అందిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది.

**-సామాజిక న్యాయం పాటించాలని**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని, అధిష్టానం నియమించిన అభ్యర్థులను పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలిపించుకోవాలని కాంగ్రెస్ ఆ పార్టీ నేతలకు సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల అంశంలో సామాజిక న్యాయం పాటించాలని యోచిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రజల్లో మంచి పేరు ఉన్న నేతలకే ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్లో అందుబాటులో ఉన్న వారికే ప్రాధాన్యం ఇవ్వాలని యోచిస్తోంది.

**-సత్తా చాటాలని**

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటి మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలని ప్రతిపక్ష పార్టీలు సన్నద్ధ మవుతున్నాయి. అధికార పార్టీకి దీటుగా గ్రామాలు, పట్టణాల్లో పలు ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టేందుకు సన్నద్ధ మవుతున్నాయి. బీఆర్ఎస్ రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, అమలు తీరుపై సమీక్షలు చేస్తోంది. ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం చేయలేకపోయిన పనులను నిలదీస్తూ, పూర్వవైభవాన్ని చాటుకోవాలని ప్రయత్నాలు ముమ్మరంగా చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పుంజు కుంది. ఆ హవాను కొనసాగిస్తూ ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకునేందుకు సన్నద్ధమవుతోంది.

### సత్తా చాటాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్న పార్టీలు



## ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న... ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 15):**
మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేటలోని హజరత్ సయ్యద్ జలాల్ ఉద్దీన్ ముల్తాని రెహ్ దర్గా ఉర్సు ఉత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముస్లిం సహోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ...
"అల్లా దయతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్ రెడ్డి, అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గోనె హరిమోహన్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, నవీన్, చాంద్ పాషా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన నిర్మాణ పనుల్లో జాప్యం తగదు

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 15):**
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో పాఠశాల భవన నిర్మాణ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పాత పాఠశాల భవనం మరమ్మతులకు గురి కావడంతో నూతన భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పనులు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ సంవత్సరం గడుస్తున్నా... బేస్ మెంట్ వరకు పనులు చేపట్టి వదిలేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బం దులు తప్పడం లేదన్నారు. కూల్చి వేసిన పాత పాఠశాలలోని చిన్న పాటి ఓ తరగతిలో పాఠశాల నిర్వహణ ఇబ్బందులను కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## మారేపల్లి కేజీబీవీ కళాశాలల్లో ప్రవేశాలు ప్రారంభం

– ప్రిన్సిపాల్ రాజేశ్వరి



పెద్దేముల్ మండల మారేపల్లి కేజీబీవీ ప్రిన్సిపాల్ రాజేశ్వరి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 15):**
పెద్దేముల్ మండల మారేపల్లి కస్తూరిభాగాంధీ గురుకుల (కేజీబీవీ) కళాశాలల్లో ఇంటర్ అడ్మీషన్‌లు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి తెలిపారు. ప్రస్తుతం (సీఈసీ)లో మాత్రం సీట్లు ఖాళీ ఉన్నాయన్నారు. ఇతర వాటిల్లో అన్ని పూర్తి అయ్యాయని దీనిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అడ్మీషన్‌ల కోరకు 10 వ తరగతి మెమే , ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ఆయా పరిదిలోని కేజీబీవీ కళాశాలల్లో సంప్రదించాలని తెలియచేశారు. కాగ తల్లి తండ్రులు లేని పిల్లలు , నిరు పేద పిల్లలకు ప్రవేశంలో ప్రాదాన్యత ఉంటుందన్నారు. విశాల మైన తరగతి గదులు, అత్యుత్తమైన భోదన అందిస్తుండటం జరుగుతుందన్నారు.

# ఇండియా క్రికెట్ టీం మాజీ కెప్టెన్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### అజరుద్దీన్‌ను సన్మానించిన నేతలు.

**తాండూరు మేజర్ న్యూస్(జూన్ 15)**
తాండూరు పట్టణానికి ఆదివారం నాడు విచ్చేసిన ఇండియా క్రికెట్ టీం మాజీ కెప్టెన్ మరియు మాజీ ఎంపి ఐన అజరుద్దీన్ కు స్థానిక నేతలు స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు అజరుద్దీన్ రావడంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. తాండూరు పట్టణంలోని విలియమున్ పాఠశాల గ్రౌండ్ లో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా అజరుద్దీన్ ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు పలువురు నేతలు మాజీ కెప్టెన్‌ను కలిసి సన్మానం చేశారు. అజరుద్దీన్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు ముజీబ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్,



బాల్‌రెడ్డి, ప్రభాకర్ గౌడ్,అబ్దుల్ రాహుఫ్, రాము, తదితరులు ఉన్నారు.

## ప్రతి పేదవాడికి విడతలవారీగా ఇందిరమ్మ ఇడ్లు అందిస్తాం. - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాడికి విడతలవారీగా ఇందిరమ్మ ఇడ్లు



అందిస్తామని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని 21వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, మల్లేపల్లి జగన్, ప్రవీణ్ కుమార్, గోవింద్ ఆంజనేయులు, షాకీర్, పద్మ చిన్న, రామరాజు, సుభాని, రాహుల్, రామకృష్ణ, చిత్తారి శ్రీనివాసులు, బాతుక శీను, సాయికిరణ్, రామకృష్ణ డిష్, భోజరాజు శీను, సైదులు యాదవ్, సైదులు గౌడ్, శివప్రసాద్, శ్రీకాంత్, ప్రశాంత్, పర్శపాకుల శేఖర్, శివ, తదితరులు ఉన్నారు.

## రాగి"తైదలు"చిరుధాన్యం క్వింటాకు రూ. 2,891

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం రాగి"తైదలు"23బస్తాలు వచ్చినట్లు క్వింటాకు గరిష్టంగా రూ.2,891ధర పలికినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.2,612ధర లభించగా,వరి(ఆర్ఎన్ఆర్) ధాన్యం4,528బస్తాలు రాగా,1010 ధాన్యం714బస్తాలు వచ్చినట్లు(ఆర్ఎన్ఆర్)సన్నరకం ధర క్వింటాకు గరిష్టంగా రూ.2,293ధర లబించినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,502ధర లబించినట్లు,వరి దొడ్డరకం1010దాన్యం క్వింటాకు గరిష్టంగా రూ.1982ధర పలికినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,512ధర లబించినట్లు,మొక్కజొన్న 556బస్తాలు రాగా గరిష్టంగా క్వింటాకు రూ.2,212ధర లభించినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,712ధర లబించినట్లు,మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## నేడు కందూరు రామలింగేశ్వర స్వామి పట్టా భూములు లీజుకు వేలం

**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని ఆధ్యాత్మిక శైవ క్షేత్రం కందూరు రామలింగేశ్వర స్వామి పట్టా వ్యవసాయ భూములను లీజుకి ఇచ్చుటకు సోమవారం దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో వేలం నిర్వహించబడునని దేవాదాయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన కౌలుదారులు రూ.20 వేలు నగదు రూపంలో డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. అధికారులు నిర్దేశించిన నియమ, నిబంధనల మేరకు కాలపరిమితి అమలులో ఉంటుందని తెలిపారు. మిగతా వివరాలకు దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** చేపల కోసం వెళ్ళి ప్రమాద వశాత్తూ చెరువులో పడి మరణించిన న్యాయవాది తిరుపతయ్యా అంత్యక్రియల్లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నారు. ఆదివారం తమ కార్యకర్త అయిన తిరుపతయ్య మరణ వార్త తెలుసుకున్న ఆయన సాయంత్రం కావేరమ్మ పేట గ్రామానికి చేరుకొని తిరుపతయ్యా అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అంత్యక్రియల్లో చివరి వరకు యాత్రలో పాల్గొన్న ఆయన మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. తిరుపతయ్య మరణం తీరని లోటు అని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# చిన్న వాగుపై నిలిచిపోయిన వంతెన పనులు- గ్రామాల ప్రజలు అవస్తలు

- మండలంలో పలుమార్గాలలో వాగులపై వంతెనలలను నిర్మించాలి
- బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం



**లింగాల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అప్పాయి పల్లి ప్రధాన రహదారి పై వంతెన నిర్మాణం మధ్యలో నిలిపి వేయడంతో ప్రజలు అవస్థ పడుతున్నారని బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు యాదగిరి సలేశ్వరం అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ లింగాల నుంచి అప్పాయపల్లి వెళ్లే మార్గంలో చిన్న వాగుపై రూ.80లక్షలతో చేపట్టిన వంతెన పనులకు బిల్లులు రాకపనులను అర్థాంతరంగా నిలిచిపోయాయని అన్నారు. దీంతో అప్పాయపల్లి, శ్రీరంగాపూర్ గ్రామాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చిన్న వాగుపై నిర్మాణ దశలో ఉన్న బ్రిడ్జిని త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా మండలంలోని పలు మార్గాలలో ఉన్న వాగులపై వంతెనలు లేక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధాన మార్గాలతో పాటు బైపాస్ మార్గాలలో ఉన్న పలు వాగులు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల మధ్య ఉన్న వాగులపై వంతెనలు నిర్మించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 26

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు.

- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత..



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత మరియు మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి డిప్యూటీ సిఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ మాజీ చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ....తెలంగాణలో ప్రజాపాలన ప్రభుత్వం నడుస్తుందని,భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాల మహానాడు శ్రీనివాసులు, డిటిడిసి నర్సింహులు, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, పులిపాటి వెంకటేష్,కోటేష్, వెంకటస్వామి ఆచారి, కీఫాయిత్, మ్యడం రామకృష్ణ, కౌసర్ బేగ్, చేపల చిన్న,మహానంది రెడ్డి, నాగరాజు, సతీష్ యాదవ్, దడవాయి నర్సింహులు, నవీన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సుపరిపాలన బీజేపీతో సాధ్యం - గోవింద్ నాయక్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఆదివారం హన్వాడ మండలం ఎనిమిది తాండా గ్రామపంచాయితీ లో మండల ఎస్టీ మోర్చ పాలమూరు జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్ అధ్యక్షతన వికసిత్ భారత్ అమృత కాలం సేవ, సుసరిపాలన, పేదల సంక్షేమానికి 11 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఎస్టీ మోర్చా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 11 సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్టీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు సబావత్ శ్రీనివాస్ నాయక్ ,జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,అచ్చుగట్ల అంజయ్య, లక్ష్మణ్ నాయక్, సురేందర్ నాయక్, మండల అధ్యక్షులు లింగన్న, సుబ్రమణ్యం, సిల్వా నాయక్, విశాల్, సంతోష్, విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. 7

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350